
# ఆరాధన సమయంలో విశ్వాసులకు వాక్యానుసారంగా బోధించండి

పిల్లలకు బోధించేవారు P7b చదివి అధ్యయనం చేయాలి

**ప్రార్థన :** "ప్రభువా, యేసు మరియు ఆయన అపొస్తలులవలె బోధించడానికి మాకు సహాయం చేయి"

ప్రస్తుతావసరాలకు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకోండి.

**1. క్రొత్త నిబంధనకు తగిన విధంగా బోధించడానికి సిద్ధపడండి.**



**హెబ్రీ 4:12.** చదివి, దేవుడు తన వాక్యాన్ని ఖడ్గంతో ఎలా పోల్చాడో చూడండి.

**మత్తయి 13** నుండి బోధించడానికి మార్గదర్శక సూత్రాలు నేర్చుకొండి.

1–2 వచనాలు చదివి యేసు బోధించడానికి వేదిక మీద నిలబడ్డాడేమో చూడండి.

*(జవాబు : యేసు బోధించేటప్పుడు తరచుగా కూర్చొనేవాడు. కొన్ని సార్లు ఆయన పడవలో కూర్చుండేవాడు. ఒక తరగతిలో బోధించినట్టు కాకుండా ప్రజలెక్కడుంటే అక్కడే ఆయన బోధించేవాడు ఆయన బోధనా నైపుణ్యాన్ని మాదిరిగా తీసుకొన్న ఆయన శిష్యులు ఆయననే అనుసరించేవారు. బోధించడంలోని మెళకువలను వారు ఆయన నుండే నేర్చుకొన్నారు. మంచి బోధకులు అలాగే చేస్తారు.)*

**మత్తయి 13:3–9 మరాయు 34–45** లోని వాక్యభాగంలో ఒక గుంపుకు యేసు బోధించిన విధానమేమిటో చూడండి.

*(జవాబు : దేవుని సత్యాలను యేసు కథలు, ఉపమానాల సహాయంతో బోధించేవాడు. ప్రజలు కథలను బాగా గుర్తు పెట్టుకోగలుగుతారు మరియు ఇతరులకు సులభంగా చెప్పగలుగుతారు. అంతే కాకుండా ప్రజలను చర్చలో పాల్గొనమని యేసు ఆహ్వానించేవాడు కాదు. క్రొత్త విశ్వాసులు తగినంత నేర్చుకొని సిద్ధపడే దాక వారిని ప్రశ్నలడగకుండ ఉంటారు మంచి బోధకులు.)*


**10–11 మరియు 36 వచనాలలో** యేసు శిష్యులకు బోధించిన విధానం చూడండి.

*(జవాబు : యేసు తన శిష్యుల ప్రశ్నలు విన్నాడు మరియు వారితో చర్చించాడు. సమావేశమైన గుంపు పరిమాణం మరియు వారి ఆత్మీయ పరిణితిని బట్టి యేసు తనదైన బోధనా విధానాన్ని అనుసరించేవాడు.)*



**సూచన :** ఏకపాత్రాభినయం చేయకండి (అంటే, అంతా మీరే మాట్లాడకండి) క్రొత్త నాయకులు గల క్రొత్త సంఘాలకు వేదిక మీద నుండి ప్రసంగంచేస్తే తగినట్టుగా ఉండదు. ఒకవేళ సమయమంతా బోధకుడే మాట్లాడితే సాతాను అతనిలో అహాన్ని పెంచుతాడు. దానివల్ల అతడు విశ్వాసులను గద్దిస్తాడు. మరియు నిరుత్సాహపరుస్తాడు. ఒకరితో ఒకరు కలిసి చేయగలిగిన 38 కార్యక్రమాలను క్రొత్త నిబంధన సూచిస్తుంది వాటిలో చాలా కార్యక్రమాలు మళ్ళీ మళ్ళీ పునరావృతమౌతాయి. ఒకరితో ఒకరు సహవాసం చేయడం, ఒకరినొకరు క్షమించడం, మన తప్పులను ఒప్పుకోవడం, ఒకరినొకరు చక్కదిద్దుకోవడం ఒకరినొకరు గద్దించుకోవడం మొదలైనవి ఆ కార్యక్రమాలలో కొన్ని. పరస్పర సంబంధం కలిగి ఉండే అటువంటి కార్యక్రమాలు చిన్న చిన్న గుంపులకే సరిగ్గా సరిపోతాయి.

**12–17 వచనాలలో** దేవునివాక్యం విన్నవారందరిలో పరిశుద్ధాత్ముడు ఒకే విధమైన ప్రభావం కలిగిస్తాడా లేదా చూడండి.




**18-23 వచనాలలో** యేసు చెప్పిన విత్తువాని ఉపమానం యొక్క భావం చూడండి.
*(జవాబు : మన హృదయాలలో దేవుని వాక్యం వేళ్ళూనేలా చేస్తే పరిశుద్ధాత్ముడు దానిని ఫలించేలా చేస్తాడు.)*

**24-30 మరియు 37-43 వచనాలలో** నిజమైన బోధన ఎంచుకోగలిగిన విచక్షణ మనకు కలిగేలా మన హృదయాలను వెలిగించడానికి పరిశుద్ధాత్ముడు ఎందుకు అవసరమో చూడండి.

**31-33 వచనాలలో** అతి కొద్ది బోధన నుండి ఎంత అధికమైన లాభం కలుగుతుందో చూడండి.

**44-50 వచనాలలో** దేవుని వాక్యాన్ని అంగీకరించినప్పుడు కలిగే ఫలితాన్ని దానిని తిరస్కరించినప్పుడు కలిగే ఫలితంతో పోల్చి చూడండి.

**52వ వచనాలలో** బోధకుడు వివిధ ఆధారాలను, ఉపకరణాలను ఉపయోగించాలా వద్దా చూడండి.
*(జవాబు : యేసు మామూలుగా పాఠశాలలలో ఉపయోగించే సాధారణ విశ్లేషణాత్మక విధానంలో బోధించలేదు. ఆ విధానంలో ఒక సిద్ధాంతాన్ని చిన్న చిన్న భాగాలుగా విభజించడం జరుగుతుంది. కాని యేసు పాత మరియు క్రొత్త నిబంధనలను జోడించి, చరిత్రలోని విషయాలను ప్రస్తుత విషయాలతో పోల్చి చెప్పాడు. ఆ విధంగా జోడించబడిన విషయాలతో మనకు ఒక సంపూర్ణమైన అవగాహన ఏర్పడుతుంది గనుక దేవుని గూర్చి మరియు ఆయన సత్యాలను గూర్చి స్పష్టంగా గ్రహించగలుగుతాము. దేవుని లక్షణాలను మరియు ఆయన కార్యాలను ఒక జాబితాగా వ్రాసి దూరంగా పెట్టలేనంతగా దేవుడు అతి తీవ్రంగా పనిచేసే క్రియాశీలి, అతి తీవ్రంగా జీవితాలను మార్చేవాడు మరియు మన హృదయాలకు అత్యంత సన్నిహితుడు. ఆ విధమైన జాబితాలతో దేవున్ని గురించి తెలుసుకోవడం అంటే ఒక అందమైన చిత్రాన్ని గూర్చి వివరించేటప్పుడు దానిలో ఉపయోగించిన రంగుల రసాయన విశ్లేషణ చేసినట్టుగా ఉంటుంది.)*

**51-52 వచనాలలో** తన బోధనలను ప్రజలు ఆచరిస్తున్నారా లేదా అని యేసు ఎలా నిర్ధారించుకొన్నాడో చూడండి.
*(జవాబు : యేసు ప్రశ్నలడిగేవాడు. ఆయన మరియు ఆయన శిష్యులు, బోధవింటున్న వారితో మాట్లాడి వారు ఏ మేరకు గ్రహించారో తెలుసుకొనేవారు. విశ్వాసులు తాము విన్న సత్యాలను గూర్చి చర్చించి, వాటిని తమ జీవితానికి ఎలా అన్వయించుకొని ఆచరించాలో తెలుసుకొనేలా మంచి బోధకులు శ్రద్ధ తీసుకొంటారు.)*

విశ్వాసులు ఒక వాక్యభాగాన్ని అధ్యయనం చేసేటప్పుడు క్రింది ప్రశ్నలడిగి వారు సరియైన విధంగా చర్చించి అధ్యయనం చేసేలా **సహాయపడండి.**

1. నీకు ఈ వాక్యభాగంలో నచ్చిన అంశమేది?
2. నీ మనసులో ఉదయించిన ప్రశ్నలేమిటి?
3. దానిలో నీకు ఏ ఆజ్ఞ లేదా ఏ వాగ్దానం కనబడింది?
4. దానిని మన జీవితాలకు అన్వయించుకోవాలంటే, మరియు ఆచరించాలంటే ఏం చేద్దాం?

**ఎఫెసి 4:11-16** చదివి, బోధించడం యొక్క ముఖ్య ఉద్దేశం తెలుసుకోండి.

**11–12 వచనాలలో** మంచి బోధన ఫలితంగా సంఘానికి ఎవరు పరిచర్య చేయాలో తెలుసుకోండి.

**13–16 వచనాలలో** మంచి బోధన ఫలితంగా జరిగే విషయాలేమిటో చూడండి. అలాగే క్రీస్తు శరీరమైన సంఘం ఏఏ కార్యక్రమాలను చేపట్టాలని దేవుడు కోరుతున్నాడో వాటితోపాటు ఎటువంటి బోధనా విధానం ఉండాలో కూడా తెలుసుకోండి.

**2. మీ తోటి పనివారితో కలిసి వారమంతటి కొరకు కార్యక్రమాలను రూపొందించుకొండి.**

క్రొత్త బోధకులను / ఉపాధ్యాయులను తయారుచేయండి. వారితో కలిసి పైన సూచించబడిన మార్గదర్శక సూత్రాలను అధ్యయనం చేయండి. ఆరాధన సమయంలో లేదా గృహకూడికలలో బోధిస్తూ వారు మీకు సహాయపడేలా చూడండి.

క్రొత్త సంఘాలలో మీరు శిక్షణనిస్తున్న బోధకులు కూడా ఈ సూత్రాలు పాటించేలా చూడండి.

సభ్యుల గృహాలను దర్శించి వారి అవసరాలేమిటో వారి మనసులో ఉన్న అనుమానాలు మరియు ప్రశ్నలేమిటో తెలుసుకోండి. అప్పుడు మీరు బోధించవల్సిన విషయాలేమిటో తెలుస్తాయి. మరియు వాటిని గూర్చి మీరు బోధించగలుగుతారు.

**3. మీ జతపనివారితో కలిసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమాన్ని రూపొందించుకొండి.**

దేవుని వాక్యం ఖడ్గంవలె ఎలా పనిచేస్తుందో వివరించండి (హెబ్రీ 4:12).

మత్తయి 13వ అధ్యాయంలో బోధించడం గూర్చి మీరు నేర్చుకొన్న మార్గదర్శక సూత్రాలను వివరించండి.

మత్తయి 13వ అధ్యాయంలో వ్రాయబడిన ఉపమానాలన్నింటిని గానీ లేదా ఏదైనా ఒక దానిని గాని చెప్పండి లేదా నాటికగా ప్రదర్శించండి. ఆ తర్వాత పైన ఇవ్వబడిన 4 ప్రశ్నలడిగి సభ్యులు దానిని చర్చించేలా చూడండి.

పిల్లలు తాము తయారు చేసుకొన్న అంశాలు ప్రదర్శించేలా చూడండి.

**ప్రభురాత్రి భోజనం** తీసుకోకముందు 1 రాజులు 8:10–13లో రాజైన సొలోమోను దేవాలయాన్ని ప్రతిష్టించిన విధానం చదవండి. పరిశుద్ధాత్ముడు మనలో నివసిస్తాడు గనుక క్రైస్తవులమైన మనం దేవుని ఆలయమని వివరించండి. (1 కొరింథీ. 3:16)

తమ గృహాలలో లేదా ఇతరుల గృహాలలో దేవుని వాక్యం బోధించేవారు తమ జీవితాలను దేవుడు ఏ విధంగా రూపాంతరపర్చాడో **వివరించాలి.**

అందరూ కలిసి కొలస్సి 3:16 **కంఠస్థం చేయాలి.**

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net